కథ

# సర్ప్రయిజ్ సర్ప్రయిజ్


జీవితం చప్పచప్పగా ఉప్పు లేని పప్పులా, కారం, మసాలా లేని చప్పిడి కూరలా, ఏ రసమూ లేని నీరస కథాంశంలా జోరు, హుషారు, సరదా లేకుండా ఉండటం నాకస్సలు ఇష్టం ఉండదు.

అందుకే చిన్నప్పటి నుంచీ ఏ పని చేసినా అది నా పక్కవాళ్లకూ, ఎదుటివాళ్లకూ ఆశ్చర్యాన్ని, అద్భుతాన్ని, ఉద్వేగాన్ని కలిగించేలా చేయటం నాకు అలవాటు అయిపోయింది. అంటే... ఒక్క మాటలో చెప్పాలంటే సర్ప్రయిజ్! రెండు మాటల్లో చెప్పాలంటే ప్లజంట్ సర్ప్రయిజ్! అందులో నాకు బోలెడు థ్రిల్ దొరుకుతుంది.

ఇంతకూ నా పేరు చెప్పలేదు కదూ! నా పేరు ప్రియదర్శిని. దూరదర్శినిలా బోర్ కొట్టించకుండా నేను ఎక్కడికెళ్లినా, ఎవరితో మాట్లాడినా నా దర్శనం అందరికీ ప్రియం కలిగించాలన్నది నా ఆశయం. కానీ అది సర్ప్రయిజింగ్‌గా మాత్రం ఉండాలి. ఈ సరదా నాకు చిన్నప్పటి నుంచీ ఉన్నదే అయినా బ్యాంకు ఉద్యోగినయి, ఓ కొడుక్కు తల్లినయినా కూడా నన్ను వదలటం లేదు. అందుకే ఏ ఫ్రెండ్ ఇంటికి వెళ్లినా, ఏ బంధువు ఇంటికి వెళ్లినా ముందుగా 'వస్తున్నా'నని' ఉత్తరం రాసో, ఫోన్ చేసో వెళ్లను నేను. చుక్క తెగిపడినట్లు సడన్‌గా ప్రత్యక్షమై వాళ్లను ఆశ్చర్యాంబుధిలో ముంచేస్తాను. వాళ్లు నోరెళ్లబెట్టి కళ్లు విప్పార్చి 'హాయ్ ప్రియా!' అంటూ నా మీద పడిపోయి, కౌగిలించేసుకుని బోలెడు ఆనందోద్వేగాలతో ఉక్కిరిబిక్కిరి అవటం నాకు కన్నులపండువగా ఉంటుంది.

అఫ్‌కోర్స్! అన్నిసార్లూ అచ్చం అలాగే తూ.చ. తప్పకుండా జరుగుతుందన్న గ్యారంటీ కూడా ఉండదనుకోండి. అలాంటప్పుడు కాస్తంత నిరాశా నిస్పృహలు ఎవరికయినా తప్పవు మరి!

ఓసారి ఇలాగే నా క్లోజ్ ఫ్రెండ్ కవిత ఇంటికి చెప్పాపెట్టకుండా ఎయిర్ బ్యాగ్ తగిలించుకుని నాలుగు గంటలు బస్ ప్రయాణం చేసి మరీ వెళ్లాను. నన్ను చూడగానే అది అనుభవించబోయే ఆనందాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో



కళ్ల ముందు దృశ్యమానం చేసుకుంటూ వెళ్లిన నాకు గుమ్మంలో అడుగుపెట్టగానే తాళం కప్ప ఆహ్వానం పలికింది. అది చూడగానే గాలి తీసిన బెలూన్‌లా నీరసపడిపోయాను. పక్కింటివాళ్లు తలుపుకొట్టి కవిత గురించి అడిగితే అది ''ఆ రోజే కుటుంబ సభ్యులందరితో కలిసి ఏదో టూర్ వెళ్లిందని, పది రోజుల దాకా రాదనీ'' చెప్పారు. ''అయ్యో.. అంత దూరం నుంచి వచ్చారు.. ఓ ఉత్తరం ముక్క అయినా ముందుగా రాసి రావలసింది'' అని సానుభూతి కూడా చూపించారు.

''కాస్త ఫ్రెష్ అవండి మా ఇంట్లో! టీ తాగుతారా?'' అంటూ సానుభూతి పూర్వక మర్యాదలు చేయటానికి ఉపక్రమించారు. ముక్కూ ముఖం తెలియని వారింట్లో సేదతీరటానికి మొహమాటం అనిపించి, ఇబ్బందిగానూ అనిపించటంతో 'నో థాంక్స్' అని చెప్పి గోడకు కొట్టిన బంతిలా తిరుగుముఖం పట్టాను. 'ఈసారి ఇలా ఇన్‌ఫామ్ చేయకుండా కాక ముందుగా చెప్పి వెళ్లాలి.. ఎక్క

డా. కోరారి వాణీ చలపతిరావు

డికెళ్లినా' అనుకున్నాను గానీ అది కొద్దికాలమే నాకు గుర్తుండిపోయింది. మళ్లీ అలవాటయిన నా సర్ప్రయిజ్ విజిట్స్ నన్ను ప్రోత్సహించటం మొదలుపెట్టాయి. దాంతో ఈసారి చిన్నప్పటి నుంచీ నన్ను పెంచి పెద్దచేసిన మా మేనత్తగారింటికి పక్కన భర్త, చంకలో పిల్లాడితో సహా ప్రయాణమై వెళ్లిపోయాను. మా అత్తయ్యకు నేనంటే చచ్చేంత ఇష్టం గనుక ''ప్రియంవదా వచ్చావా.. నా తల్లే ఎన్నాళ్లయిందే నిన్ను చూసి'' అని తెగ సంబరపడిపోతూ నన్ను అక్కున చేర్చుకుని నా నుదుటున ముద్దు పెట్టుకుంటుందనీ... మా వారికి తెగ మర్యాదలు చేసి నా కొడుకుని చంక దింపకుండా గారాబం చేస్తుందనీ అనుకున్నాను. కానీ అవేవీ జరగలేదు. అత్తయ్య ఇంట్లోనే ఉంది గానీ చికెన్‌గున్యా జ్వరంతో మంచం పట్టి మూలుగుతూ పడుకుని ఉంది. వారం రోజులయిందట... ఎముకలు, కీళ్లు ఒకటే నొప్పులట. ఆ జ్వరం ఆమె నుంచి మామయ్యకూ అంటుకుందట. అందుకని ఆయనా ముసుగుతన్ని ఆమె పక్కనే మరో మంచం వేసుకుని పడుకుని తనూ మూలుగుతూ అత్తయ్యతో యుగళగీతం ఆలపిస్తున్నాడు.

ఆ ఇంటి చికెన్‌గున్యా తన వంటికీ ఎక్కడ అంటుకుంటుందో అనే భయంతో హడలిచచ్చిన పనిమనిషి ఈమధ్య ఆ ఛాయలకు కూడా రాకపోవటంతో ఇంటి నిండా దుమ్ము, చెత్తా చెదారం, వంటింటి నిండా అంట్లగిన్నెలు, బాత్‌రూమ్‌లో మైలబట్టలతో ఆ ఇంటి వాతావరణం మున్సిపాలిటీ చెత్తకుండీని తలపించింది.

అదంతా చూసి మా వారు పట్టరాని కోపంతో నన్ను తినేసేలా చూశారు. మా అత్తయ్య ''అయ్యో రాకరాక ఇలాంటి టైమ్‌లో వచ్చావేమే. వచ్చే ముందు ఒక ఫోను అయినా చేసి ఉంటే ఇప్పుడు రావద్దని చెప్పి ఉండేదాన్ని'' అని సన్నాయి నొక్కులు నొక్కింది మూలుగుల రాగం ఆలపిస్తూ.

''ఎలాగోలా ఉండమందామన్నా ఇదో అంటురోగంలా ఒకళ్లకొస్తే అందరినీ చుట్టబెడుతున్న జ్వరమాయె. పైగా చంటిపిల్లాడు కూడానాయె ఈసారికి వెళ్లిపోయి మరోసారి తప్పనిసరిగా రండి. ఏం చేస్తాం మరి! పరిస్థితి అలా వచ్చింది'' అంటూ వీడ్కోలు కూడా చెప్పేసింది.

మేము మాత్రం ఏం చేస్తాం? యుద్ధంలో ఓడిపోయి వెనుతిరిగిన సైనికుల్లా... ముఖాలు వేళ్లాడేసుకుని తత్కాల్‌లో టిక్కెట్లు కొనుక్కుని చేసిన తప్పుకు శిక్షలా డబుల్‌చార్జి ఫైన్‌గా చెల్లించి, మా ఇంటికి మేం తిరిగి వచ్చేశాం. వారం రోజులు వంటపనీ, తిండి పనీ ఉండదన్న వీరావేశంతో 'వచ్చాక చూసుకోవచ్చులే' అన్న తాత్కాలిక ఆనందంతో డబ్బాలన్నీ ఖాళీ చేసి, బిందెల్లోని నీళ్లన్నీ గుమ్మరించి బోర్లించి మరీ వెళ్లానేమో వచ్చేసరికి ఇల్లు అయ్యవారి నట్టిల్లులా బోసిగా ఉంది.

అప్పుడే నేను మరోసారి ఒక నిర్ణయానికి వచ్చేశాను. ఈసారి 'నో సర్ప్రయిజ్ విజిట్స్' అని. ఈ మంచి బుద్ధి ఎంతకాలం నా బుర్రలో కుదురుగా ఉంటుందో చూడాలి ప్రస్తుతానికి మాత్రం. 'ఒకటి రెండుసార్లు అలా జరిగిందని ఇక ఎప్పుడూ అలాగే జరుగుతుందా? అందరూ ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లు పట్టుకుని తిరగటానికి వెళతారా, అందరికీ చికెన్‌గున్యాలు వస్తాయా చోద్యంగానీ, అనుకుని ఊరట చెంది మా వారినీ ఊరట చెందేలా చేశాను. చివరగా ఈసారి ఎక్కడికి వెళ్లినా పిల్లవాడిని కూడా మీ దగ్గర ఉంచి నేనొక్కదాన్నే వెళతాను గానీ మిమ్మల్ని మాత్రం తీసుకెళ్లనులెండి అన్నాను వాగ్దానం చేస్తూ.

అయినా ఈ విజిట్స్ ఒక్కటే అని కాదు.. నాకు ఏ పని చేసినా సర్ప్రయిజింగ్‌గా చేయటం ఇష్టం అనీ అలవాటు అనీ ముందే చెప్పాను కదా. బంధుమిత్రులకి ప్లజెంట్ సర్ప్రయిజ్ గిఫ్ట్స్ ఇవ్వడం కూడా నాకు చాలా చాలా ఇష్టమైన విషయం. కొంత మంది ఎవరికయినా గిఫ్ట్ ఇవ్వటం అంటే అదో పెద్దయాగమో, యజ్ఞమో అన్నంత హడావుడీ చేస్తుంటారు. ''నీకు ఫలానా గిఫ్ట్ కొంటున్నాను'' అని ముందు ప్రకటనలిచ్చి ముందుగానే బట్టబయలుచేసి గిఫ్ట్ కొనడంలో ఏం ఆనందం ఉంటుందో నాకు అర్థం కాదు. ఇంకొంతమంది ఉంటారూ అక్కడికి ఎదుటి

## అనుష్క ఆశ!

ఇప్పటి వరకూ గ్లామరస్ స్టార్‌గా రాణిస్తూ వస్తున్న అనుష్క నటిగా కూడా తన టాలెంట్‌ని నిరూపించుకునే సినిమా చేస్తోందిప్పుడు. కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారవుతున్న 'అరుంధతి'లో నటనకు ప్రాధాన్యతగల పాత్రని పోషిస్తోందామె. నటిగా ఈ సినిమా తనకి ఎంతో పేరు తెస్తుందని, దాంతో హీరోయిన్‌గా తెలుగు ఇండస్ట్రీలో తనకు మరింత ఆదరణ లభిస్తుందనే ఆశతో వుందిప్పుడు అనుష్క. అయితే 'అరుంధతి' పేరుతో గతంలో సౌందర్య హీరోయిన్‌గా క్రాంతికుమార్ దర్శకత్వంలో వచ్చిన సినిమా ఫ్లాపయింది. మరి కొత్త అరుంధతి ఎలా వుంటుందో చూడాలి!



వాళ్ల డబ్బులు లేక వస్తున్నట్టు.. చేతిలో డబ్బులు పెట్టి నీకు కావల్సింది కొనుక్కో అంటారు. అదే నాకు నచ్చదు. డబ్బులిస్తే వాళ్ల డబ్బుల్లో ఇవీ కలిసిపోయి గుర్తుగా మనం ఏదీ ఇచ్చినట్టు ఉండదు. గిఫ్ట్ అంటే ఎలా ఉండాలి? ఓ తీపి గుర్తుగా కలకాలం గుర్తుండిపోయేలా ఉండాలి. ఆ గిఫ్ట్ చూసినప్పుడల్లా ఆ బహుమతి గ్రహీతలకు మనం గుర్తు వచ్చేలా ఉండాలి. అదీ గిఫ్ట్ అంటే! ఇంకొంతమంది గిఫ్ట్ ఇచ్చే విధానమయితే మరీ హాస్యాస్పదంగా ఉంటుంది. తను కూడా వాళ్లను షాపింగ్‌కు తీసుకెళ్లి ''నీకు నచ్చింది కొనుక్కో'' అంటారు. అందులో ఏం థ్రిల్ ఉంటుందో నాకు అర్థం కాదు. అందమైన గిఫ్ట్ ప్యాక్‌లో ర్యాప్ చేసి పైన ఎర్రటి రిబ్బన్‌తో పువ్వులా నాట్ వేసి, విష్ చేస్తూ మనం గిఫ్ట్ ఇస్తే, అది తీసుకున్న వాళ్లు ఆ గిఫ్ట్ ఓపెన్ చేసి చూసుకుని ఆశ్చర్యానందాలతో 'వావ్!' అని అరుస్తూ 'థాంక్యూ' అంటూ మురిపెంగా ఆ గిఫ్ట్ వంక మెరిసే కళ్లతో చూసుకుంటుంటే ''ఇచ్చుటలో ఉన్న హాయీ.. మరి ఎచ్చటనూ లేనే లేదనీ'' అంటూ మన మనసు ఆనందంతో గంతులెయ్యదూ. అందుకే నేనంటాను 'గిఫ్ట్'లు ఇవ్వడం ఒక కళ' అని అది అందరికీ రాదు. అందమైన ఆలోచనలు తెలివైన ఐడియాలు ఉన్న నాలాంటి ఏ కొద్దిమందికో తప్ప. అయినా అందులోనూ అడపాదడపా చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి అనుకోండి.

ఉదాహరణకి మా పెళ్లయిన కొత్తలో మా వారి బర్త్‌డే రోజు సర్‌ప్రయిజ్‌గా ఆయనకు తెలియకుండా ఓ గిఫ్ట్ ఇవ్వాలని బోలెడు డబ్బులు ఖర్చు పెట్టి వైట్‌కలర్ మీద బ్రౌన్ చెక్స్ ఉన్న బ్రాండెడ్ షర్టు, స్నఫ్ కలర్ ప్యాంటు కొని గిఫ్ట్ ప్యాక్ చేసి ఇచ్చాను. అది చూసి ఆయన ఆనందపడినట్టే కనపడ్డారు. ఓపెన్ చేసి 'వావ్' అని కూడా అరిచారు. ''థాంక్యూ'' చెప్పి నా చెక్కిలి మీద ఓ చిన్న ముద్దిచ్చి అప్పటికప్పుడు ఇష్టంగా వేసుకున్నారు కూడా. కానీ సమస్య ఎక్కడ వచ్చిందంటే షర్టు చేతులు పొడుగయి అరచేతులు కూడా దాటి బయటికి వచ్చేశాయి. ప్యాంటు కాస్త పిక్కటమై ఏ తమ్ముడి ప్యాంటో అడుక్కుని, ఇరికించుకుని మరీ వేసుకున్నట్టుగా ఉంది. తెల్ల ముఖం వేశాను నేను.

అప్పుడు నేను ఆయనకు కొత్త పెళ్లాన్ని గనుక ఇప్పటిలా గుడ్లురిమి చూడటాలు, చిరుబురులాడటాలు ఉండేవి గావు. విసుర్లలోనూ ఓ జోకు, సుతిమెత్తనితనం ఉండేవి.

''ఫరవాలేదు ఎడ్జెస్ట్ అవ్వచ్చు. బాగానే ఉంది. అయినా ప్రియా.. నువ్వు ఈ గిఫ్ట్ కొనే ముందు నాకోసారి చెప్పి ఉండాల్సింది. నా కరెక్ట్ సైజులు చెప్పి ఉండేవాడ్ని. లేకుంటే ఇద్దరం కలిసి షాపుకెళ్లి కొనుక్కునే వాళ్లం కదా. ఇప్పుడేమయిందిలే ఎక్స్ఛేంజ్ చెయ్యొచ్చు'' అని అనటమే కాదు అప్పటికప్పుడు వెళ్లి వేరే డ్రెస్ తెచ్చుకున్నారు.

నా ఉత్సాహం మీద చల్లటి నీళ్లు చల్లినట్లు అయింది ఆ సమయంలో. 'అంత కష్టపడి అన్నన్ని షాపులు తిరిగి అంత డబ్బు నా పాకెట్ నుంచి ఖర్చు పెట్టి కొన్నది ఆయనకు ప్లజెంట్ సర్‌ప్రయిజ్ ఇద్దామనే కదా. ఆ గిఫ్ట్ ఆయనకు బాగా నచ్చుతుందని, నప్పుతుందని ఆశపడి కొంటే ఇదేంటి ఇలా అయింది?' అనిపించింది. ఆ తరువాత 'జీవితం అంటే నిరాశలు, ఆశాభంగాలు తప్పవు కాబోలు' అని నన్ను నేను ఓదార్చుకున్నాను చాలాసేపు.

నేను ఎం.బి.ఏ. చదువుతున్న రోజుల్లో కూడా ఓసారి ఇలాగే అయింది. మా క్లాస్‌మేట్ బర్త్‌డే వస్తే ఎంతో ఇంట్రెస్ట్‌గా అందమైన మేకప్ కిట్ ఒకటి కొని బహుమతిగా ఇచ్చాను. అది నా ముందే నేనిచ్చిన బహుమతిని ఓపెన్ చేసి చూసి నేనాశించినట్టు 'వావ్' అనకుండా 'అయ్యో' అని, 'సారీనే ప్రియా! నేను కాస్మెటిక్స్ ఏవీ వాడను. మేకప్ చేసుకుంటే స్కిన్ పాడయిపోతుందని నా భయం. కనీసం లిప్‌స్టిక్ కూడా వేసుకోను. మా అమ్మ నాకు చిన్నప్పటి నుంచీ కుంకుడుకాయలతో తలస్నానం చేయటం, ముఖానికి పసుపు, పాలు రాసుకోవటం, జుట్టుకు హెన్నా, మందారాకులు, ఉసిరికపొడి పెట్టుకోవడం వంటి నేచురల్ మేథడ్స్ నేర్పింది' అంది.


ఉసూరుమన్నాను నేను.

''నాకు ఉపయోగపడనివి నేను తీసుకొని కూడా వేస్ట్ కదా. నువ్వే వీటిని యూజ్ చెయ్యి'' అంటూ నా గిఫ్ట్‌ను నాకే మర్యాదగా తిప్పికొట్టింది. మా ఆఫీసులో పనిచేసే నా కొలీగ్ సరిత దగ్గరి నుంచి కూడా నాకు అలాంటి అనుభవమే ఎదురయింది. చీరలు, కాస్మెటిక్స్, చెవి రింగులు ఇస్తే నచ్చుతాయి- నచ్చువు చదువుకుని ఉద్యోగం కూడా వెలగబెడుతోంది గనుక ఓ మంచి పుస్తకం కొనిస్తే ఇక తిరుగుండదని ఓ మంచి ఇంగ్లీష్ నవల కొని తనకు బర్త్‌డే గిఫ్ట్‌గా ఇస్తే అది దాన్ని అటూ ఇటూ పేజీలు తిప్పి చూసి, పెదవి విరుస్తూ ''నాకు బుక్ రీడింగ్ హ్యాబిట్ అస్సలు లేదు. నువ్వు ఇచ్చావు గనుక ఇక ఇది అలమారాలో ఓ అలంకార వస్తువుగా పెట్టాల్సిందే. ఇంత డబ్బు పెట్టి ఇది కొనకుండా ఏ మేకప్ కిట్టో కొని ఉండాల్సింది. నాకు కాస్మెటిక్స్ అంటే చాలా పిచ్చి అని నీకు తెల్సుగా?'' అంది.

ఈడ్చి ఒక్కటేయాలన్నంత పిచ్చి కోపం వచ్చింది నాకు. ఇది ఇస్తే అది అంటారు. అది ఇస్తే ఇది అంటారు. అసలు ఈ భూలోకంలో ఎవరి టేస్ట్‌లు ఎలాంటివో తెలుసుకోవటం ఆ బ్రహ్మకైనా సాధ్యమేనా? అనుకున్నాను విసుగ్గా. ఈసారి ఎవ్వరికీ ఎలాంటి గిఫ్ట్‌లూ ఇవ్వకూడదని చేతి చమురు వదిలించుకునే ఇలాంటి సరదాలకు ఇక స్వస్తి చెప్పాలనే గట్టి నిర్ణయానికి

## తెలివైన స్నేహ

**భూమిని నమ్ముకున్న మనిషికి తిరుగు లేదని శోభన్‌బాబు లాంటి సినిమావాళ్లు నిరూపించిన సిద్ధాంతాన్ని స్నేహ ఫాలో అవుతున్నట్టుంది. తనకి అందుబాటు ధరలో ఎక్కడ ప్లాట్లు, ఇళ్లు దొరికితే వాటిని కొనేసి కొన్ని నెలలు ఆగి వాటిని తిరిగి రెట్టింపు ధరలకి అమ్మేస్తూ తెలివిగా లాభాలు గడిస్తోందిట. ముఖ్యంగా హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరుల్లో ఇలా కొంటూ అమ్ముతోందిట. అవును మరి దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలిగా!**




వచ్చాను విరక్తితో. ఇక నుంచీ 'నో సర్ప్రయిజ్ విజిట్స్.. నో సర్ప్రయిజ్ గిఫ్ట్స్' అని మంగమ్మ శపథం లాంటి శపథం ఒకటి పట్టి భీష్మించుకుని కూర్చున్నాను. అయినా లోలోన భయంవేస్తూనే ఉంది. ఎప్పుడు ఏ క్షణంలో నా పట్టుదల సడలిపోతుందోనని.

★ ★ ★

నేను పనిచేస్తున్న బ్యాంకులో నాకు ఈమధ్య ఆర్.ఎమ్.గా ప్రమోషన్ అనుకోకుండా వచ్చింది. ట్రాన్స్‌ఫర్ అయి వెళితే వెళ్లాను గానీ ఓ పరపతి, హోదా, కారు, డ్రైవరు, బ్రాంచ్ ఇన్‌స్పెక్షన్స్‌కు వెళ్లటం వంటివన్నీ అనుకోండా నన్ను వరించేశాయి.

ఇంకేముంది- రెచ్చిపోయాను. అసలే సర్ప్రయిజ్ విజిట్స్ అంటే పడి చచ్చేదాన్ని. ఈసారి అధికార హోదాలో సబార్డినేట్స్‌ను గజగజలాడించే ఇన్‌స్పెక్షన్ విజిట్స్ అంటే దుమ్ము లేపకుండా వదలిపెడతానా? సర్ప్రయిజ్ విజిట్స్‌తో బ్రాంచి మేనేజర్లను గడగడలాడించాను. ఓసారి ఓ మారుమూల బ్రాంచ్‌కి వెళ్లేసరికి కనిపించిన దృశ్యాలు నన్ను అబ్బురపరిచాయి. అది పెద్దగా కస్టమర్స్ ఉండే బ్రాంచ్ కాకపోవటంతో కౌంటర్‌లో కూర్చున్న ఎకౌంటెంట్ కనకారావు ముందున్న టేబుల్ మీద తలవాల్చి కునుకు తీస్తున్నాడు. అసిస్టెంట్ మేనేజర్ అప్పారావు ఆ పక్కనే ఆర్.డి. సెక్షన్‌లో పనిచేసే ఆశాలతతో సరసాలు ఆడుతున్నాడు. ప్యూను సింహాచలం సెల్‌ఫోన్‌లో ఎవరితోనో హస్కు కొడుతున్నాడు. సడన్‌గా అక్కడ నన్ను చూసి అందరూ కంగారు పడిపోయారు. ఒకరికొకరు సైగలు చేసుకుని చటుక్కున లేచి నిల్చుని నాకు సలాములు చేశారు. ఇక మేనేజర్ చాంబర్‌లోకి నేను వెళితే ఆయన కంప్యూటర్‌లో తీరుబడిగా పేకాట ఆడుకుంటూ కనిపించాడు. చతుర్ముఖ పారాయణంలో ఆయన సిద్ధహస్తుడని ఆఫీసు వదలగానే ఆయన ముందుగా వెళ్లేది పేకాట క్లబ్ కని విని ఉన్నాను గానీ ఆ వాసనలు మరీ ఆఫీసులోనూ అంటుకుని వదలనంటున్నాయని నాకేం తెల్సు. నన్ను చూడగానే చటుక్కున సిస్టమ్ ఆఫ్ చేసి ''రండి! రండి! వెల్‌కమ్ మేడమ్'' అంటూ అతి వినయంతో తెగ మెలికలు తిరిగిపోయాడు చేసిన తప్పు కప్పిపుచ్చుకోవటం కోసం.





అలా రోజుకు ఒకటి.. రెండు బ్రాంచులు కాదు చాలా బ్రాంచ్‌లు ఇన్‌స్పెక్షన్ చేస్తాను... నా సర్ప్రయిజ్ విజిట్స్‌కు బ్యాంకు సిబ్బంది దిమ్మెక్కిపోతున్నారు. ఎప్పుడు, ఏ వైపు నుంచి, ఎలా ఊడిపడుతుందో, అప్పుడు మేము ఏ స్థితిలో ఏ భంగిమలో ఉంటామోనని హడలి చస్తున్నారట స్టాఫ్. ప్రియదర్శిని అన్న నా పేరును మార్చి అప్రియదర్శిని అని కూడా పెట్టేశారట! ఈమెకు ఇదేం మాయ రోగం.. ఈ రోజు ఇన్‌స్పెక్షన్‌కి వస్తున్నానని ముందుగా నోటీసు పంపి వస్తే ఆ రోజు కాస్త మంచి బట్టలు వేసుకుని వచ్చి, కుర్చీలో నిటారుగా కూర్చుని పనిచేస్తున్నట్లు నిజంగానే కాకపోయినా కనీసం నటించనయినా నటిస్తాం కదా అనుకుంటూ చిరుబురులాడుతున్నారట. వాళ్లకేం తెలుసు అందులో ఉండే థ్రిల్, ఆనందం! కోతికి కొబ్బరికాయ దొరికినట్టు అసలే సర్ప్రయిజ్ విజిట్స్ అంటే ఇష్టపడే నాకు సర్ప్రయిజ్ ఇన్‌స్పెక్షన్స్ చేసే అధికారం, హోదా దొరికాయని! అయినా ఇన్‌స్పెక్షన్స్ అలా చేయకపోతే ఉద్యోగుల అసలు రంగు బయటపడేదెలా? ఎవరు పనిదొంగలో, ఎవరు కుంభకర్ణులో, ఎవరు అవినీతిపరులో ఎలా తెలుస్తుంది?

సర్ప్రయిజ్ విజిట్స్‌లో ఆనందమూ, ఉత్తేజమే కాదు బోలెడు పనులూ చక్కబడతాయి. అంతేకాదండోయ్ చిన్న చిన్న లాభాలూ ఉంటాయి. మా మేనత్త కూతురు ఒకామె ఉండేది. పేరు రజని. చాలా సరదా మనిషి. కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడటం అందులో కాస్తంత హాస్యాన్నీ రంగరించటం దానికి అలవాటు. 'ఇంటికి ఎవరన్నా అతిథులు సడన్‌గా వస్తే చెప్పకుండా వచ్చారని విసుక్కుంటాం గానీ ఒక విధంగా అదే హాయి. ముందుగా చెప్పో, మన ఆహ్వానం మీదో వస్తే నాలుగు రకాల కూరలు, పిండివంటలు,

## రాజాను మెచ్చుకున్న పూనమ్

వరసగా ఫ్లాపులలో మూడోది కూడా సాధించి హాట్రిక్ కొట్టినట్టయింది పూనమ్ బజ్వాకి. ఆమె నటించిన 'వేడుక' కూడా పరాజయాన్ని చవిచూసింది. కానీ ఎంతో ఆశావహంగా కెరీర్‌లో ముందడుగు వేస్తానంటున్న పూనమ్- 'వేడుక' సినిమాలో హీరో రాజా పట్ల ఎంతో అభిమానాన్ని ప్రదర్శిస్తోంది. 'నిజంగా రాజా ఎప్పుడూ నవ్వు ముఖంతోనే కనిపిస్తూ ప్లెజెంట్‌గా వుంటారు. చాలా మంచి మనిషి' అంటూ తెగ పొగుడుతోంది. 'ఆనంద్' తర్వాత రాజాకి కూడా చెప్పుకోదగిన హిట్టు ఇంతదాకా లేదు.



స్వీట్లు), హాట్స్‌తో నడుం విరిగిపోయేలా చాకిరీ చేసి షడ్రసోపేతంగా వండి, వడ్డించి పెట్టాల్సి వస్తుంది. అదే చెప్పాపెట్టకుండా ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా ఊడిపడ్డారనుకో ఉన్నవేవో పెట్టి పంపిస్తే సరిపోతుంది. కాకుంటే మధ్యమధ్య 'అయ్యో మీరు చెప్పకుండా వచ్చారు. సమయానికి సరియైన పదార్థాలేవీ లేవు. ఇప్పుడు చేద్దామన్నా టైమ్ లేదు' అన్న డైలాగులు కొడితే సరిపోతుంది'' అంటుంది నవ్వుతూ.

అలా ఆ రోజు అనుకోకుండా రజని గుర్తుకు రాగానే ఫ్లాష్‌లా నా మెదడులో ఓ ఆలోచన మెరిసింది. రజని ఇప్పుడు వైజాగ్‌లో ఉంటోంది ఇద్దరు పిల్లలు, భర్త, మామగారితో కల్సి. ఒకసారి దాని దగ్గరికి సడెన్‌గా వెళ్లి సర్‌ప్రయిజ్ ఇస్తే? అతిథులు ఎలాగూ చెప్పకుండా రావాలని అది కోరుకుంటుంది గనుక దాని కోరిక తీర్చి పెట్టిందేదో తిని వస్తే సరిపోతుంది. చేతిలో కారు ఉంది. పైగా ఎంతో దూరం కూడా కాదు పొద్దున్నే వెళ్లి మళ్లీ సాయంత్రానికి వచ్చేయవచ్చు అనుకోగానే నా ఆలోచనకు రెక్కలొచ్చేసాయి.

ఓ ఆదివారం మా వారికి అన్నీ సిద్ధం చేసి పెట్టేసి, పనిలో పనిగా నా కొడుకునూ ఒప్పజెప్పేసి నేను కారు ఎక్కేసాను.

అసలే ఎండాకాలం.. అందులోనూ వెళుతున్నది కోస్టల్ ఏరియా అయిన విశాఖ. చాలా వేడిగా ఉంటుందని ముందుగానే ఊహించటం వల్ల ఇంతకు ముందు మా మేనత్తగారింటికి వెళ్లినప్పటి చేదు అనుభవం గుర్తుకు రావడం వల్లా మా వారిని, మా అబ్బాయిని కష్టపెట్టదలచుకోలేదు.

ఉదయం పది గంటలకు విశాఖ చేరుకుంటానని అనుకుంటే దారిలో కారు కొంచెం ట్రబుల్ ఇవ్వడంతో పదకొండున్నరకు చేరుకున్నాను. సీతమ్మధారలో ఓ ఇండిపెండెంట్ హౌస్‌లో ఉంటారు రజని వాళ్లు. కారు రోడ్డుపక్కన బయటే ఆపించి చిన్న గేటు తీసుకుని లోపలికి వెళ్లాను. రజని నన్ను చూసీ చూడగానే ఆశ్చర్యాంబుధిలో మునిగితేలాలన్నది నా ఎక్స్‌పెక్టేషన్. కానీ నాకు అది కనిపించలేదు. లోపల ఎక్కడుందో గానీ బయట కనిపించిన ఓ ఊహించని దృశ్యం నన్ను సిగ్గుతో నేలచూపులు చూసేలా చేసింది. వసారాలోని ఓ వాలుకుర్చీలో ఓ నడివయసు వ్యక్తి.. బహుశ రజని మామగారేమో అటొక కాలు, ఇటొక కాలు బారజాపి పైన వళ్లంతా గాలి తగిలేలా దాదాపు నగ్నంగా ఉన్నట్టు పడుకొని ఉన్నాడు. ''అబ్బ! హుష్'' చేతిలోని విసనకర్రతో విసురుకుంటూ ఆపసోపాలు పడుతున్నాడు. నల్లగా తుమ్మ మొద్దులా ఉన్న వంటి రంగు, కుండబొజ్జ అన్నీ ఎక్స్‌పోజ్ అవుతూ హడలిచచ్చేలా ఉంది ఆ దృశ్యం.

''ఏమండీ'' అని నేను పిలవగానే ఆయన ఉలిక్కిపడి, ఖంగారుపడి, ఒక్క ఉదుటున లేచి ఇంట్లోకి పరుగుతీశాడు బొజ్జను ఎగరేసుకుంటూ. 'ఆయన వంటి నిండా బట్టలేసుకుని రావటానికి ఏ గదిలోకో దూరి ఉంటాడు' అనుకుంటూ నేనే ఓర వాకిలిగా ఉన్న తలుపు తోసుకుంటూ 'రజనీ' అని పిలుస్తూ లోపలికి వెళ్లాను. ఇలా అడుగు పెట్టానో లేదో అలా కెవ్వున కేకపెట్టి ఒక్క ఉదుటున బయటకు జంప్ చేశాను. రజని భర్త రాధాకృష్ణ అప్పుడే స్నానం చేసి వచ్చినట్లున్నాడు జారిపోతున్న లుంగీని అడ్డం పెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తూ ప్యాంట్ వేసుకునే పనిలో మునిగి ఉన్నాడు. నేను పెట్టిన కేకకు అతనూ అదిరిపడి తలతిప్పి చూసి లుంగీ కొసలను చేతిలో పట్టుకుని హనుమంతుడిలా కుప్పిగంతులేశాడు ఆ గదంతా.

## దశ మారేనా?

**అమీషా పటేల్ సినీ కెరీర్ అంత ఆశాజనకమైన రీతిలో ప్రస్తుతం లేదనే చెప్పాలి. అటు హిందీ సినిమాలతోపాటు సౌత్‌లో కూడా ఆఫర్లు అంతగా లేకపోవడం మాట అలా వుంచితే- అమీషా బాయ్‌ఫ్రెండ్-దర్శకుడు అయిన విక్రమ్ భట్‌తో కూడా రిలేషన్స్ తగ్గుముఖం పట్టాయంటున్నారు బాలీవుడ్ జనాలు. ప్రస్తుతం విక్రమ్- యువతార కంగనతో చనువుగా వుండడమే కాదు, తన కొత్త సినిమాల్లో చాన్సులివ్వడానికి ఆసక్తి కనబరుస్తున్నాట్ట. ప్చ్! అమీషా!!**



ఈ కేకలు, హడావుడికి లోపలి నుంచి స్పీడ్‌గా బయటికి వచ్చిన రజని నన్ను చూసి ''ఓ నువ్వా! చెప్పా పెట్టకుండా అకస్మాత్తుగా ఏమిటీ రాక? బాగున్నావా? మీ వారు రాలేదా? బాబునయినా తీసుకురాలేదంటి'' అంటూ ఆప్యాయంగానే నన్ను ఆహ్వానించింది.

''చుట్టాలు అకస్మాత్తుగా వస్తేనే నయం అని నువ్వు అంటూ ఉంటావుగా. అందుకే సర్‌ప్రయిజింగ్‌గా వచ్చాను'' అన్నాను.

''మరీ ఇంత సర్‌ప్రయిజ్ అయితే భరించటం కష్టమని బహుశ బయట మా మామగారూ ఇంట్లో మా వారూ నిరూపించే ఉంటారే ఈపాటికి. సందున మరో సీన్ ఉంది. చూస్తావా? గాబు దగ్గర మా వాడు బట్టలిప్పేసుకుని ముచ్చటగా మూడోసారి జలకాలాడుతున్నాడు. సమ్మర్‌లో విశాఖకు వస్తే ఇక్కడి ఉక్కపోతకు కనిపించేవన్నీ ఇలాంటి దృశ్యాలే... రా! రా! కూర్చో. అప్పుడు నేనేదో సరదాగా అన్నట్టు సడన్‌గా వచ్చావని ఉన్నవేవో పెట్టి పంపించనులే. అతిథి మర్యాదలు బాగానే చేస్తాను'' అంటూ వదిన గనుక మేల మాడింది.

'సర్‌ప్రయిజ్.. సర్‌ప్రయిజ్' అంటూ ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడికి పడితే అక్కడికి అలా వెళ్లిపోతే ఒక్కసారి భయంకర 'నగ్నసత్యాల'ని కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అనుభవపూర్వకంగా తెలిసిరావటంతో 'ఇంకోసారి ఛస్తే సర్‌ప్రయిజ్ విజిట్స్‌కి వెళ్లకూడదని' గట్టి నిర్ణయం తీసుకున్నాను. ఈసారి తీసుకున్న ఈ నిర్ణయం మాత్రం నిజంగా గట్టిదే... పుట్టుట్టిది.. కొద్దిరోజులుండి తరువాత మర్చిపోయేది అస్సలు కాదు.. అనే అనుకుంటున్నాను.

☆